విషయము నంబరు :- 207

9

రి.క.నం.4048/86, ఎఫ్-2,

విషయము:- లేఔట్లు - ఆర్థికముగా వెనుకబడిన మత్స్యకార్మికతెగకు చెందిన వారి కొరకు భీమునిపట్నము సముద్రతీరమున నిర్మించతలపెట్టిన గృహ సముదాయమునకు సంబంధించిన లేఔటు మరియు ప్లాన్లు నమూనాకు ఉపాధ్యక్షులవారు జారీచేసిన అనుమతిని ధృవపరచుట గూర్చి.

- - - - - - -

భీమునిపట్నము పురపాలక సంస్థ కమీషనరువారి లేఖ తే 26-8-86 దీనిలో భీమునిపట్నము, మత్స్యకార్మిక సంఘకన్వీనరు దాఖలుచేసిన దరఖాస్తును జతచేస్తూ, భీమునిపట్నము, సముద్రతీరమున ఆర్థికముగా వెనుకబడిన మత్స్య కార్మిక తెగలకు చెందిన వారి కొరకు నిర్మించ తలపెట్టిన గృహసముదాయమునకు సంబంధించిన లేఔటు మరియు ప్లాన్లు నమూనాను నిర్ధారించి పంపవలసినదిగా కోరియున్నారు.

సదరు కమీషనరు వారి కోరిక ననుసరించి సుమారు 262 మంది మత్స్యకార్మికులకు వసతి కలుగురీతిన లేఔటు మరియు ప్లాన్లు నమూనాను తయారుచేసి, భీమునిపట్నము పురపాలక సంఘ కమీషనరుగారికి యీ కార్యాలయ లేఖ నం.ప్లానింగు 4048/86, ఎఫ్-2, తే 28-2-87 దీన అర్జంటు విషయముగా భావించినందున నగరాభివృద్ధి సంస్థ ఆమోదము తీసుకొనకుండా పంపబడినవి. లేఔటుకు సంబంధించిన వివరములు ఈ దిగువ నుపేర్కొనబడినవి.

| వరుస నం. | వివరము | ఎకరములు | శాతము |
|---|---|---|---|
| 1. | ప్లాట్లు యొక్క విస్తీర్ణము | 1.47 | 56.54 శాతము |
| 2. | రహదారులు మరియు బాటలు | 0.84 | 32.31 " |
| 3. | ఖాళీ స్థలములు, చెట్లు ఉన్న స్థలముతో కలుపుకొని | 0.29 | 11.25 " |
| | మొత్తం | ఎ. 2.60 | 100.0 శాతము |

| | |
|---|---|
| మొత్తము ప్లాట్లు | 131 |
| ప్లాటు సైజు | 15'-0'' ఇంటు 30'-0'' |
| ప్లాటు విస్తీర్ణము | 50 చదరపు గజములు |
| మొత్తం యూనిట్లు | 262 |

మత్స్యకార్మిక తెగకు చెందిన వారి కొరకు భీమునిపట్నములోని నిర్మించతలపెట్టిన గృహసముదాయమునకుసంబంధించిన లేఔటు మరియు ప్లాను నమూనాను ఉపాధ్యక్షులవారు, నగరాభివృద్ధి ఆమోదము తీసుకొనకుండా ముందుగా కమీషనరు, భీమునిపట్నం మున్సిపాలిటీవారికి పంపించిన చర్యను ఖరారు చేయవలసినదిగా నగరాభివృద్ధి సంస్థను కోరడమైనది.

07.

207 ఖరారు చేయడమైనది.

Pnul